నూతన కూరగాయల మార్కెట్ యార్డును సందర్శించిన దిండిగల రాజేందర్

తొలిసమయం, ఇల్లందు;జూన్, 26:

ఇల్లందు పట్టణంలోని పాత కూరగాయల మార్కెట్ పక్కన నూతనంగా నిర్మించిన కూరగాయల మార్కెట్ దుకాణాలను మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షుడు దిండిగల రాజేందర్ శుక్రవారం పార్టీ నాయకులతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా మార్కెట్ సముదాయంలోని దుకాణాలను పరిశీలించిన ఆయన, అక్కడ వ్యాపారం ప్రారంభించిన దుకాణదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మార్కెట్‌లో ఉన్న మౌలిక సదుపాయాలు, భౌతిక పరిస్థితులను పరిశీలించి, సమస్యల పరిష్కారానికి అవసరమైన సూచనలు, సలహాలతో కూడిన నివేదికను మున్సిపల్ కమిషనర్‌కు అందజేస్తామని తెలిపారు. అలాగే అధికారులను ప్రత్యక్షంగా కలిసి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరనున్నట్లు చెప్పారు.పట్టణ ప్రజలు, వ్యాపారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మార్కెట్‌లో అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆయన సూచించారు. గత ఎన్నో సంవత్సరాలుగా నిమ్మకాయలు, సీజనల్ పండ్లు విక్రయిస్తూ ఎండలోనే వ్యాపారం చేస్తున్న చిన్న వ్యాపారులకు కూడా మార్కెట్‌లో దుకాణ గదులు కేటాయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ జబ్బార్, మాజీ ఉపాధ్యక్షుడు షేక్ అబ్దుల్ నవీన్, మండల నాయకులు ఎస్కే గాజీ, దేరంగుల పోశం, గడ్డి శ్రీను, పర్కాపల్లి రవి, లలిత్, పాసి సన రాజేష్, ఇమ్రాన్, మునుగంటి శివ, బజార్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లెందులో ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభం

తొలి సమయం, ఇల్లందు;జూన్, 26:

ఇల్లెందు మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో ఎస్ఐఆర్ ప్రక్రియను గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని 15వ వార్డు కౌన్సిలర్ సోనీ సుదర్శన్ కోరి, వార్డు ఆఫీసర్ లావణ్య, ఆర్పి సునీత సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు ఎస్ఐఆర్ ప్రక్రియను సక్రమంగా నిర్వహించి అర్హులందరూ ఇందులో భాగస్వాములు కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇల్లెందు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సుమిత్ కోరి, బూత్ ఏజెంట్ సంతోష్ కోరి, ఇతర ముఖ్యనాయకులు,స్థానికప్రజలు పాల్గొన్నారు. అధికారులు ప్రజలు సహకరించి ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు.

గని ప్రమాద మృతులకు పాసి కుల సంఘం శ్రద్ధాంజలి

తొలి సమయం, ఇల్లందు;జూన్, 26:

మొహరం సందర్భంగా సింగరేణి ఇల్లందు ఏరియాలోని ష్లట్ ఇంక్లైన్ గని ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కార్మికులు, అధికారులకు తెలంగాణ పాసి సమాజ్ ఇల్లందు ఏరియా ఆధ్వర్యంలో ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, 1938లో ఇల్లందు గని ప్రమాదంలో మొత్తం 43 మంది మరణించగా, వారిలో ఆరుగురు పాసి కులానికి చెందిన కార్మికులు ఉన్నారని గుర్తు చేశారు. తొలి తరం గని కార్మికుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి ఏడాది మొహరం రోజున సంస్మరణ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీజీఎం రవికుమార్, పర్సనల్ ఆఫీసర్ సుధాకర్, పాసి కుల సంఘం టౌన్ కమిటీ అధ్యక్షుడు రాంలాల్ పాసి, ఉపాధ్యక్షులు ఆనంద్ కుమార్ పాసి, కిషన్ పాసి, దద్దు పాసి, రోహిత్ పాసి, సంజు కుమార్ పాసి తదితరులు పాల్గొన్నారు.

టియుడబ్ల్యూజే (ఐజేయు) పినపాక నియోజకవర్గ నూతన కమిటీ ఎన్నిక

తొలి సమయం, మణుగూరు జూన్ 26 :

తెలంగాణ యూనియన్ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టియుడబ్ల్యూజే- ఐజేయు) పినపాక నియోజకవర్గ నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. శుక్రవారం మణు గూరులోని అంబేద్కర్ సెంటర్‌లో గల డివిఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో ఈ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. జాతీయ కౌన్సిల్ సభ్యులు బివి రమణ రెడ్డి, జిల్లా అధ్యక్షులు జాగు వెంకటరత్నం, కార్యదర్శి జానుమాల రమేష్ ల సమక్షంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా విభాగాలకు నూతన కమిటీలను ఎన్నుకు న్నారు. ఈ ఎన్నికల వివరాలను జిల్లా కార్యవర్గ సభ్యులు పూజారి చందు అధికారికంగా వెల్లడించారు. పినపాక నియోజకవర్గం ప్రింట్ మీడియా నూతన కమిటీఅధ్యక్షులుగా పిండిగ వెంకట్ (వార్త), కార్యదర్శిగా బర్ల జోషి (ప్రజాపక్షం), ఉపాధ్యక్షులుగా మహేష్ రెడ్డి (సాక్షి), యదారి శివరామ కృష్ణ (తెలంగాణ వాణి), తిప్పని శ్రీనివాస్ (ఆంధ్రజ్యోతి,)గౌరవ సలహాదారులుగా వంగూరి నాగేశ్వరరావు (ప్రజాపక్షం), కోశాధికారిగా సనప భరత్ (ఆంధ్రప్రభ),సహాయ కార్యదర్శిగా కనుకు రమేష్ (భారతశక్తి),,కమిటీ సభ్యులుగా శ్రీరామ్ బృహస్పతి(నవతెలంగాణ), కొల్లు నాగేశ్వరరావు (మెట్రో ఈవినింగ్), పి. నర్సింహారెడ్డి (మన భద్రాద్రి), అంజం యాకన్న (విశాలాంధ్ర), నక్క సురేష్ (మీడియా టుడే), వుల్లోజు బాబూరావు (దిశ), జిల్లపల్లి ఓం ప్రకాష్. అలాగే పినపాక నియోజకవర్గం ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీ అధ్యక్షులుగా పంపన రమేష్ (10 టివి), కార్యదర్శిగా జిన్నే ఉపేందర్ (రాజ్ న్యూస్),కోశాధికారిగా రవి కిరణ్ (ఐ న్యూస్),సహాయ కార్యదర్శిగా మర్రి సాంబిరెడ్డి (ప్రైమ్ 9 న్యూస్), ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా గుర్రం రవి (హెచ్ఎమ్ టివి), దాసరి వెంకట్ (బిగ్ టివి). ఈ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు నియోజకవర్గ పరిధిలోని జర్నలిస్టులు, పలువురు ప్రముఖులు అభినందనలు, శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం నూతన కమిటీ నిరంతరం కృషి చేస్తుందని ఎన్నికైన ప్రతినిధులు తెలిపారు.

భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా మొహర్రం వేడుకలు..

కొత్తగూడ, గూడూరు, గంగారం మండలాల్లో

ఆధ్యాత్మిక సందడి

తొలి సమయం కొత్తగూడ26 జూన్ 2026

కొత్తగూడ, గూడూరు, గంగారం మండలాల్లో మొహర్రం పండుగను ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో, సంప్రదాయ బద్ధంగా అత్యంత ఘనంగా నిర్వహించారు. గ్రామాలు, మండల కేంద్రాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తాజీయాల ఊరేగింపులు శాంతియుతంగా సాగి భక్తి, క్రమశిక్షణ, సామర స్యానికి ప్రతీకగా నిలిచాయి.మొహర్రం ఇస్లామిక్ నూతన సంవత్సరంలో తొలి మాసం. ఈ పవిత్ర మాసంలో ముఖ్యంగా కర్బలా యుద్ధంలో సత్యం, ధర్మం కోసం ప్రాణత్యాగం చేసిన హజ్రత్ ఇమామ్ హుస్సేన్ (అ.స.) మరియు వారి సహచరుల త్యాగాలను స్మరించుకుంటారు. వారి త్యాగం మానవత్వం, న్యాయం, ధర్మ పరిరక్షణకు చిరస్థాయిగా నిలిచిందని ముస్లిం పెద్దలు పేర్కొన్నారు. అందుకే మొహర్రం కేవలం ఒక పండుగ మాత్రమే కాకుండా త్యాగం, సహనం, న్యాయం, శాంతి, మానవ విలువలను గుర్తు చేసే పవిత్ర సందర్భమని తెలిపారు. ఈ సందర్భంగా మసీదులు, ఇమాంబారాల్లో ప్రత్యేక మతపరమైన కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు ప్రార్థనలు చేస్తూ

దేశంలో శాంతి, సౌభ్రాతృత్వం, ప్రజల సుఖసంతోషాల కోసం దైవాన్ని ప్రార్థించారు. తాజీయాల ఊరేగింపులు సంప్రదాయ బద్ధంగా నిర్వహించగా, యువత, చిన్నారులు, పెద్దలు ఉత్సాహంగా పాల్గొన్నారు.వేడుకల సందర్భంగా స్థానిక ప్రజలు, వివిధ వర్గాల నాయకులు పరస్పరం మొహర్రం శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ మత సామరస్యాన్ని చాటారు. హిందూ, ముస్లిం సోదరులు కలిసి వేడుకల్లో పాల్గొనడం ద్వారా ఐక్యత, సోదరభావం మరింత బలపడింది.మొహర్రం వేడుకలు ప్రశాంతంగా జరిగేలా పోలీసులు విస్తృత భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఊరేగింపుల మార్గాల్లో ప్రత్యేక బందోబస్తు నిర్వహిస్తూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పర్యవేక్షించారు. మొత్తంగా కొత్తగూడ, గూడూరు, గంగారం మండలాల్లో మొహర్రం వేడుకలు భక్తి, ఆధ్యాత్మికత, శాంతి, సామరస్యాల నడుమ అత్యంత వైభవంగా ముగియగా, ప్రజల్లో ఐక్యతా భావాన్ని మరింత బలోపేతం చేశాయి. ఈ వేడుకలు మతాల మధ్య పరస్పర గౌరవం, సోదరభావం, మానవతా విలువలను చాటి చెప్పేలా ఘనంగా నిర్వహించబడటం విశేషం.

పీర్ల నిర్వాహ కుడు అఖిల్ పాషా

మొహర్రం పండుగ సందర్భంగా నిర్వహిం చిన వేడుకలు భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరిగా యని పీర్ల నిర్వాహకుడు అఖిల్ పాషా తెలిపారు. ప్రతి సం వత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా మొహర్రం సందర్భంగా పది రోజుల పాటు ప్రత్యేక మతపరమైన కార్యక్రమాలు, ప్రార్థన లు, పీర్ల దర్శనం, తాజీయాల ఏర్పాట్లు నిర్వహిస్తున్నామని చెప్పారు.ఈ వేడుకలకు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై పీర్లను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారని పేర్కొన్నారు. కుల, మతాలకు అతీతంగా హిందూ, ముస్లిం సోదరులు కలిసి వేడుకల్లో పాల్గొనడం సామరస్యానికి ప్రతీకగా నిలిచిందన్నారు.మొహర్రం వేడుకలు పరస్పర సోదరభావం, ఐకమత్యానికి నిదర్శనమని, భక్తుల సహకారంతో అన్ని కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని అఖిల్ పాషా తెలిపారు.

బీఎల్ఓలు, బీఎల్ఏలకు సహకరించాలి

కార్పొరేటర్ మునిగడప పద్మ

తొలి సమయం, కొత్తగూడెం; జూన్, 26:

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వచ్చే బీఎల్ఓలు, బీఎల్ఏలకు ఓటర్లు పూర్తి సహకారం అందించాలని 16వ డివిజన్ కార్పొరేటర్ మునిగడప పద్మ పిలుపునిచ్చారు.శుక్రవారం కొత్తగూడెం నియోజకవర్గంలోని రామవరం 182వ పోలింగ్ బూత్ పరిధిలో ఇంటింటికీ తిరిగి దరఖాస్తు ఫారాలు పంపిణీ చేస్తున్న బీఎల్ఓలు, బీఎల్ఏలతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జూన్ 25 నుంచి జూలై 24 వరకు నిర్వహించే ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంలో కొత్త ఓటర్ల నమోదు, మరణించిన వారి పేర్ల తొలగింపు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఉన్న ఓట్ల తొలగింపు, ఓటరు జాబితాలోని తప్పుల సవరణ చేపడతారని తెలిపారు.ఓటర్లు తమకు అందజేసిన ఫారాలను పూర్తిగా నింపి బీఎల్ఓలకు అందజేయాలని, సందేహాలుంటే బీఎల్ఏల సహాయం

తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీఎల్ఓ శివరాం, సీపీఐ జిల్లా నాయకుడు మునిగడప వెంకటేశ్వర్లు, బీఎల్ఏ జావిద్ పాషా, టీఆర్ఎస్ బీఎల్ఏ అంజుమ్, నాయకుడు కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలపై మరిపెడలో అవగాహన ర్యాలీ

యువతే దేశ భవిష్యత్తు:

సీఐ ఎల్. పవన్ కుమార్

తొలి సమయంమరిపెడ, జూన్ 26:

అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం , అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని మరిపెడ పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక ప్రజల భాగస్వామ్యంతో మరిపెడ పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించి, అనంతరం కార్గిల్ సెంటర్‌లో మానవహారం చేపట్టి మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ప్రజలతో కలిసి మాదక ద్రవ్యాల నిర్మూలన ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా సీఐ ఎల్. పవన్ కుమార్ మాట్లాడుతూ, మాదక

ద్రవ్యాల విషయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రపంచంలో అత్యధిక యువజన జనాభా కలిగిన దేశం భారతదేశమని, యువతను గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడగలిగితే దేశ భవిష్యత్తును రక్షించినట్లేనని పేర్కొన్నారు.గంజాయి, డ్రగ్స్ అక్రమ రవాణా లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం అందించే వారికి రూ.5,000 నగదు బహుమతి అందజేస్తామని తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐలు గంద్రాతి సతీష్, ప్రభాకర్ రెడ్డి, పోలీసు సిబ్బంది, స్థానిక ప్రజలు, యువత పాల్గొని మాదక ద్రవ్యాల నిర్మూలనకు తమ వంతు సహకారం అందించాలని ప్రతిజ్ఞ చేశారు.

రాష్ట్రస్థాయి పద్మశాలి ఉద్యోగుల సదస్సు సంఘ బలోపేతానికి దోహదం

జిల్లా అధ్యక్షుడు

అనంతుల లక్ష్మీనారాయణ

తొలిసమయం, కొత్తగూడెం, జూన్ 26:

తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం (టీపీయూఎస్) రాష్ట్ర సంస్థాగత అధ్యక్షుడు ఈగ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి పద్మశాలి ఉద్యోగుల సదస్సులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకత్వం సంఘ ఐక్యతను మరింత బలోపేతం చేస్తూ, పద్మశాలి ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, సంక్షేమ కార్యక్రమాల అమలు, సేవా కార్యక్రమాల విస్తరణకు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చింది. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో హాజరైన ప్రతినిధులతో కలిసి జిల్లా కార్యవర్గ సభ్యులు సదస్సులో పాల్గొని సంఘ బలోపేతం, ఉద్యోగుల సంక్షేమం, సేవా కార్యక్రమాల విస్తరణ, భవిష్యత్ కార్యాచరణ, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు తదితర అంశాలపై జరిగిన చర్చల్లో తమ అభిప్రాయాలను వెల్లడించారు. రాష్ట్రస్థాయి సదస్సు విజయవంతంగా నిర్వహించిన రాష్ట్ర కమిటీని జిల్లా కార్యవర్గ సభ్యులు అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు అనంతుల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, రాష్ట్రస్థాయి సదస్సులు సంఘ బలోపేతానికి,

ఉద్యోగుల ఐక్యతకు దోహదపడతాయని పేర్కొన్నారు. సదస్సులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు అనంతుల లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి దూలం నట్రాజ్, సంస్థాగత కార్యదర్శి పసునూతి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షురాలు కొండి పద్మజ, సంయుక్త కార్యదర్శి వన్నాల విద్యాసాగర్, నిర్వాహక కార్యదర్శి బాతాల వెంకటేశ్వర్లు, క్రియాశీలక సభ్యురాలు కొండి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం

హెచ్ఎం :పద్మ . సి.ఐ తాటిపాముల సురేష్ పిలుపు

తొలి సమయం, ఇల్లందు;జూన్, 26:

రొంపేడు ఏ జి హెచ్ ఎస్ పాఠశాలలో అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవ సదస్సు ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో ఇల్లందు సీఐ తాటిపాముల సురేష్ మాట్లాడుతూ యువత వ్యసనాలకు దూరంగా ఉండి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హెచ్చరించగా హెచ్ఎం పద్మ మాట్లాడుతూ విద్యార్థి దశమించే డ్రగ్స్ వంటి అలవాట్లకు దూరంగా ఉంటూ ఉత్తమ సంస్కారాన్ని అలవర్చుకోవాలని ఇచ్చారు ఎస్సై సర్పంచ్ ఉపాధ్యాయులు పి. సారయ్య, తల్లిదండ్రులు పాల్గొనగా ఈ కార్యక్రమం విద్యార్థుల ప్రతిజ్ఞతో ముగిసింది.

తెలంగాణ రాజ్యాధికార పార్టీ జూలై 5న భువనగిరిలో సభ

వనపర్తి జిల్లా అఖిలపక్ష ఐక్యవేదికకు తీన్మార్

మల్లన్న ప్రత్యేక ఆహ్వానం

తొలి సమయం, వనపర్తి జూన్ 26

వచ్చేనెల 5వ తారీఖు భువనగిరిలో జరిగే సభకు వనపర్తి జిల్లా నుండి ఐక్యవేదిక నాయకులకు ఆహ్వానం పలుకుతూ ఫోన్ ద్వారా తెలియజేయడం జరిగింది.అలాగే తెలంగాణ రాజ్యాధికార పార్టీ నుండి వనపర్తి జిల్లా అధ్యక్షుడు విజయ్ యాదవ్ వారి కమిటీ ద్వారా ఆఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు డా సతీష్ యాదవ్ కు ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డా సతీష్ యాదవ్ మాట్లాడుతూ బీసీలు పెట్టిన ఏ సభకు అయినా అఖిలపక్ష ఐక్యవేదిక సంపూర్ణ మద్దతు తెలుపుతుందని, ప్రజా సమస్యలపై మాట్లాడే ప్రతి ఒక్కరికి ఐక్యవేదిక మద్దతు ఉంటుందని.భువనగిరిలో జరిగే సభకు తప్పకుండా మేము హాజరవుతామని, అలాగే వివిధ ప్రజా సంఘాలు కూడా హాజరుకావాలని మేము కోరుతున్నాము. భవిష్యత్తులో ఒక్కొక్కరు ఒక్కొక్క విధంగా కాకుండా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని అభ్యర్థిస్తున్నామని డా సతీష్ యాదవ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధ్యక్షుడు విజయ్ యాదవ్, కోటేశ్వర్, మహేందర్, భీమన్న, బాల దాసు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థులకు అండగా బటర్ఫ్లై చారిటబుల్ ట్రస్ట్

విద్యా సామగ్రి పంపిణీతో పాటు,

ఒక పూట భోజన ఏర్పాటు

తొలిసమయం, ములకలపల్లి, జూన్ 26 :

మండలం పరిధిలోని పాత గుండాలపాడు గ్రామపంచాయతీ పరిధిలోని పాలవాగు గ్రామంలో దట్టమైన అటవీ ప్రాంతంలో నివసిస్తున్న ఆదివాసి గిరిజన విద్యార్థులకు బటర్ఫ్లై చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. పాలవాగు గ్రామంలోని బ్రిడ్జ్ స్కూల్‌లో చదువుతున్న విద్యార్థులకు పలకలు, స్లేట్ పెన్సిళ్లు, తెలుగుఇంగ్లీష్ విద్యా చార్టులను అందచేయడంతో పాటుగా విద్యార్థులకు ఒక పూట పౌష్టికాహార భోజనాన్ని ఏర్పాటు చేశారు. దూర అటవీ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రతి ఆదివాసి చిన్నారికి నాణ్యమైన విద్య అందేలా సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలన్న నిర్వాహకులు అటవీ ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజన విద్యార్థుల్లో విద్యాపట్ల ఆసక్తిని పెంపొందించడం, వారికి అవసరమైన ప్రాథమిక విద్యా సామగ్రిని అందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్ రూప్లా నాయక్, బ్రిడ్జ్ స్కూల్ ఉపాధ్యాయురాలు పుష్ప, గ్రామస్తులు హరి, ఇడమ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.